
# స్నేహకారి

ఆరె పద్మజాచౌదరి





ఆ రోజు నిద్రకు ఉపక్రమించేసరికి చాలా పొద్దుపోయింది. ఆవిడ అప్పటికే ఆరుసార్లు మందలించింది "పడుకోండి" అని. చదువుతున్న పుస్తకం పూర్తయితే గానీ నిద్రపోయే అలవాటులేదు నాకు. అయినా ప్రొద్దు గుంకక ముందే పడుకుని ప్రొద్దు ఎక్కక ముందే లేచి నేనేం పొటుపడాలి? ఎలాగూ రిటైర్ అయ్యాను. పెన్షన్ మీద కాలక్షేపం చేస్తున్నాం నేనూ మా ఆవిడానూ. ఐదారు గదులున్న ఇంట్లో బొత్తిగా ఇద్దరమే ఉంటే బిక్కుబిక్కుమంటోంది అంటోంది ఆవిడ. నాకలాంటిదేవీ ఉండదు. చేతిలో పుస్తకం ఉంటే చాలు. ఆవిడకెమో ఇంటిపని. తోటపని సరిపోతుంది. ఉన్న కొంచెం స్థలంలో మాకు సరిపడా కూరగాయలు కాయిస్తోంది. తరచు ఇరుకూ పొరుకూ పంపిస్తుంది.అయినా తోచ డంలేదు అని ఎప్పుడూ సణుగుతూనే ఉంటుంది.

శారీరక శ్రమపడ్తోంది కాబట్టి ఆవిడ త్వరగా నిద్రపోతుంది. త్వరగా నిద్రపోతోంది కాబట్టి త్వరగా నిద్రలేస్తుంది. ఆవిడ గురకల సవ్వడిని వినడానికి అలవాటుపడిన బ్రతుకు నాది. అది లేకపోయినా బాగుండదు.

ఉన్నట్టుండి ఎక్కడినుండో మూలుగు వినవచ్చింది. నిజానికి అది చాలా సేపటినుండి వినిపిస్తోన్నా నేనే పఠనంలో పడిపోయి నిర్లక్ష్యం చేశాను. అంతకంతకూ అధికమౌతున్న ఆ బాధాతప్త ధ్వని నన్ను తట్టిలేపింది.

నేను ఆ శబ్దం వస్తున్నవైపు మనసును నిలిపాను.

అది నిస్పందేహంగా మనిషి చేస్తున్న చప్పుడు కాదు. మా ఇంటి వరండానుండి వస్తోంది.

చదువుతున్న పుస్తకాన్ని పక్కనపెట్టి బయటకు వెళ్లాను.

చలికో, మరి ఏ బాధకో.. అదురుతూ మునగదీసుకుని పడుకున్న ఆకారం కుక్కలా ఉంది. లైటువేసి చూశాను. హఠాత్తుగా వచ్చిన అమిత కాంతికి ఆ కుక్క కళ్లు మూసుకుంది. మూసుకున్న రెప్పల మాటున అణిగిపోయింది దాని బాధ.

నేను పరీక్షగా చూశాను.

దాని గాయం అయితే నా కండ్ల పడలేదు గానీ వరండా అంతా రక్తపు బొట్లూ, ఎండిపోయిన మరకలూ.

నాకు పరిస్థితి అర్థం అయ్యింది. జాలితో నా మనసు నిండిపోయింది. ఆ కుక్కను కదిలించి గాయానికి మందు రాయాలని నేను చేసిన ప్రయత్నం వృధా అయ్యింది. నేను దగ్గరకు వెళ్తే చాలు అది గుర్రున అరుస్తోంది.

నేను దాన్ని దాని కర్మానికి వదిలెయ్యక తప్పలేదు. వెళ్లి పడుకున్నాను. వెంటనే నిద్ర పట్టేసింది. కుక్క గూర్చిన యోచనా మరుగున పడిపోయింది.

తెల్లారి లేచేసరికి ఏడు దాటింది. లేస్తూనే అలవాటుగా వంటగదిలోకి వెళ్లాను.

ఆశ్చర్యం!

మంచంమీద నుండి నేను దిగిన సవ్వడి గ్రహించి కాఫీ గిన్నె స్టౌమీద ఎక్కించే మా ఆవిడ అక్కడలేదు. నేను ఇల్లంతా వెతుక్కుంటూ బయటకువెళ్లాను.

అక్కడి దృశ్యం నాకు మరింత ఆశ్చర్యాన్ని కలిగించింది.

ఆవిడ కుక్కముందు ఓ పళ్లెంలో పాలుపోసి అది త్రాగడానికి సహాయపడ్తోంది. నిజానికి ఈ విషయంలో విస్తుపోవాల్సిన విషయం ఏమీలేదు. కానీ, మా ఆవిడ గూర్చి తెలిసిన ఎవ్వరైనా బోలెడంత ఆశ్చర్యపోతారు. ఆమె ఇంతవరకూ కుక్కల్ని ముట్టుకోగా, వాటి దగ్గరగా వెళ్లగా, అవి సమీపిస్తుంటే సహించగా ఎవ్వరూ చూడలేదు.

"పుత్రీ" అన్న నా పిలుపుకు కళ్లెత్తి చూడకుండానే ఊ అంది. అంటే ఎంత ధ్యానంలో పడిపోయిందో అర్థమయ్యింది.

"పాపం దెబ్బ బాగా తగిలిందండీ. హాస్పిటల్ తెరిచే టైంకి కొంచెం దీన్ని తీసుకువెళ్లి చూపించండి. తిండి తిని ఎన్నాళ్లయ్యిందో, డొక్క లోపలకు పీక్కుపోయింది అంది.

నేనేమీ అనలేకపోయాను.

ఆమెలో పొంగి పొరలుతున్న మాతృత్వాన్ని కళ్లారా చూస్తూ నిలబడిపోయాను.

ఆ మధ్యాహ్నం నేను ఆ కుక్కను హాస్పిటల్‌కు తీసుకు వెళ్లిన విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదనుకుంటాను. డాక్టరు చూసి ఫర్వాలేదు అని ధైర్యం చెప్పి మంచి జాతిదే అన్నాడు.

"ఎంత వయసుంటుంది?" అని అడిగాను.

డాక్టర్ వింతగా ఎప్పటి నుండి పెంచుతున్నారు మీరు?" అన్నాడు.

నేను జరిగింది చెప్పాను.

ఆయన పరీక్షగా చూసి.

సంవత్సరం ఉంటుంది. అంతే. పెంపుడు కుక్కేను ఇది అన్నాడు.

నేను దాన్ని జాగ్రత్తగా తీసుకొచ్చాను ఇంటికి.

నేను వచ్చేసరికి ఆవిడ ఆత్రుతగా ఎదురు చూస్తోంది. మమ్మల్ని చూసి ఎదురొచ్చి ఏమన్నారు?'' అంది.

నేను చెప్పాను.

తర్వాత దానికి శ్రద్ధగా వైద్యం చేయించాను. ఆవిడ ప్రేమగా సాకింది. కుక్క త్వరగానే కోలుకుంది. మొదట్లో బెరుగ్గా ఉన్నదల్లా రానురానూ ఇల్లంతా ఇష్టానుసారం తిరగసాగింది.

చాలా రోజులు మేం దాని కోసం ఎవ్వరైనా వస్తారని చూశాం. మా చుట్టుపక్కల తెలిసిన వాళ్లను వాకాబు చేశాం. ఎవ్వరూ మాది ఈ కుక్క అని ముందుకు రాలేదు.

ఇప్పుడది మాకు బాగా మాలిమి అయ్యింది. ఇల్లంతా అల్లరి చేస్తోంది, ఆడుకుంటోంది. బట్టలు, చెప్పులు, బ్యాగులూ చింపేస్తోంది. మేం బయటకు వెళ్తోంటే తానూ వస్తానని మారాం చేస్తోంది.

బయటకువెళ్తే దాని కోసం నేను బిస్కట్లు తెస్తాను. తీసుకురాకపోతే ఊరుకోదు. గయ్యిన లేస్తుంది. గయ్యాలి గంప!

మొట్ట మొదటిసారి మా ఇంట్లో మాంసం ఉడుకుతున్న వాసనకు నేను దిగ్భ్రాంతుడ్నయ్యాను.

ఏమిటి? అన్నాను వెళ్లి గడపదగ్గరే నిల్చుని.

ఆవిడ మాత్రం తాపీగా చిన్నూ కోసం అంది.

కుక్కకు మేం పెట్టుకున్న పేరు చిన్నూ, చిటికెలు వేసి చిన్నూ అని పిలిస్తే చాలు ఎక్కడున్నా పరుగున వస్తుంది.

అలా చిన్నూ మా జీవితంలో తెలియకుండా ప్రవేశించి అంతా తానే ఆక్రమించుకుంది. మా జీవితానికి ఇప్పుడు చిన్నూ లక్ష్యం. చిన్నూ లేకుండా ఇన్నేళ్లూ ఎలా బ్రతికామా అని చాలా సార్లు అనుకున్నాం. చిన్నూ రాకతో నా పుస్తక పఠనం కూడా మందగించింది.

నేనెప్పుడైనా ఆవిడను కేకలేసినా, మందలించినా నా ఎదురుగా నిల్చొని కయ్యిన అరుస్తుంది.

సర్లే. మళ్లా అనను అన్నాక గానీ శాంతించదు.

ఈ మధ్య పాలవాడికీ, పేపరు వారికీ మా ఇంటికి రావాలన్నా భయమే. వాళ్లు గేటు దగ్గర వుండగానే మొదలెడ్తుంది. దాని పోరు పడలేక ఇంటికి వచ్చే వాళ్ల సంఖ్య తగ్గిపోయింది.

ఆ లోటును చిన్నూయే భర్తీ చేసింది.

ఇలా సాగుతూ ఉండగా

హఠాత్తుగా మా మీద అఘాతంలా వచ్చిందో ఫోను.

నేను చిన్నూకు సబ్బుతో రుద్ది శుభ్రంగా స్నానం చేయిస్తున్నాను. ఆవిడ పెరటి తోటలో ఉంది. అప్పుడొచ్చిందా ఫోను. రెండు నిమిషాల య్యాక ''తియ్యి'' అని నేను బాత్రూంలోంచి అరిచాను. ఆవిడిక లాభంలేదనుకోని వచ్చి ఫోను రిసీవ్ చేసుకుంది మాట్లాడి వస్తూ.

మీకే అనేసి వెళ్లిపోయింది తన పనిలోకి.

నేను చిన్నూని ఎత్తుకొని మెత్తటి టవల్‌తో తుడుచుకుంటూ ఫోన్ మాట్లాడాను. ఆ ఫోన్ పెట్టేశాక చాలా సేపటి దాకా షాక్‌నుండి తేరుకోలేదు.

ఏమయ్యింది! అందావిడ నన్ను చూసి.

నాకు ఒక్కసారి ఆవిడ్ని వాటేసుకుని బావురుమనాలనిపించింది. ఒళ్లో ఉన్న చిన్నూకేసి చూశాను. అది కళ్లతోనే పరామర్శిస్తోంది నన్ను. ఎప్పుడూ అంతే దాని చూపులు సూటిగా తాకుతాయి నా ఎదను.

'ఎవరో... నారాయణ గారట. మన చిన్నూ తనదేనంటున్నాడు'' అన్నాను కూడబలుక్కుంటూ.

ఆవిడ అచేతనురాలయ్యింది.

చివ్వరకు ఒకరినొకరం ఓదార్చుకున్నాం.

ఏమిటట గ్యారంటీ? అయినా ఇన్నాళ్లకెలా తెలిసింది వాళ్లకు? చిన్నూ మన ఇంటికి వచ్చి ఏడాది దాటిపోయింది?'' అందామె దబాయింపు ధోరణిలో.

''లాభంలేదు. అతడు చిన్నూ పోలికలూ గుర్తులూ అన్నీ.. అన్నీ సరిగ్గా చెప్పాడు. అతడు చెప్తుంటే చిన్నూ ఫోటో చూపినట్టే అనిపించింది అన్నాను.

'' 'ఇన్నాళ్లూ ఏం చేశాడుట?'

ఆమెలో దాగని ఉక్రోషం.

ప్రయత్నిస్తూనే ఉన్నాను అన్నాడు. ఇవ్వాళే మన మురళీధర్ చెప్పాడుట. నంబరు తీసుకొని ఫోన్ చేశాడట. క్రొత్తలో తెలిసిన వాళ్లందర్నీ అడిగాం కదా మురళీధర్ ఇవ్వాళ సమాచారం అందించి పుణ్యం కట్టుకున్నాడు. నా కంఠంలో నిష్ఠూరం చెప్పిన వ్యక్తిమీద. మురళీధర్ని పదే పదే ఫూల్! ఫూల్! అని తిట్టుకున్నాను.

''మీరేం అన్నారు?'' అందావిడ.

నేనేం అనలేదు. అతనే అన్నాడు రేపొస్తానని.

నేనింకా పూర్తిగా చెప్పలేదు ఆవిడతో. రేపొచ్చి తీసుకువెళ్తానన్నాడు అని చెప్తే అది సంపూర్ణం అయ్యేది.

అయినా ఆవిడ భారంగా నిట్టూర్చింది.

నా ప్రక్కనే కూర్చుంటూ చిన్నూని తన దగ్గరకు తీసుకుంది. చిన్నూకి ఏం అర్థమయ్యిందో గాని మమ్మల్నే చూస్తూ కూర్చుంది.

ఆ రోజంతా మా ఇంట్లో స్మశాన వైరాగ్యం.

చిన్నూ కూడా అల్లరి చేయలేదు. ఎవ్వరొచ్చినా మొరగలేదు. నిశ్శబ్దంగా నా మంచం క్రింద పడుకుంది.

తెల్లవారింది.


నేను ఫోను కేసి భయం భయంగా చూస్తున్నాను.

అది మ్రోగింది.

చేసింది నారాయణే.

''వస్తున్నాను'' అని వారెంటు ఇచ్చాడు.

అతడొచ్చేసరికి నేనూ, ఆవిడా సిద్ధంగా కూర్చున్నాం. అతడ్ని అయిష్టంగా ఆహ్వానించాం.





## పిచ్చి

గోపాలం పిచ్చాసుపత్రిలో ఒకవ్యక్తి తనపేరును గోడమీద పదేపదే రాసుకుని దాని వంక చూస్తూ తనలో తను నవ్వుకుంటున్నాడు! అది చూసి ఇంకో వ్యక్తి

'అదేమిటి నీ పేరు అలా గోడమీద రాసుకుని నవ్వుకుంటున్నావ్ ' అడిగాడు

''నాపేరు గోడ మరిచిపోకుండా ఉండేందుకు'' అన్నాడు మొదటి వ్యక్తి తన పనిలో నిమగ్నమైపోతూ.






"(డౌనీ ఏది?" అన్నాడు అతడు వస్తూనే (డౌనీ అంటే విన్నా అన్నమాట. అతని కళ్ళు హాలంతా గాలించాయి.

బయటనుండి మనిషి వచ్చినప్పుడు మౌనం వహించడం విన్నాకి ఇదే (పథమం.

నేను అతని మాట విననట్లే నటిస్తూ కూర్చోమని కుర్చీ చూపించాను. ఆవిడైతే కనీసం లేవనన్నా లేవలేకపోయింది.

నారాయణ కూర్చొని (డౌనీకి తామెంత (పేమగా పెంచింది, అది కనబడకపోయినప్పుడు తన చిన్న కొడుకు ఎన్ని రోజులు అన్నం మానిందీ, వాళ్లావిడ ఎట్లా ఏడ్చిందీ, తాను వెతకడానికి ఎంత డబ్బు ఖర్చు పెట్టిందీ చెప్తున్నాడు.

అతడు చెప్పేది వింటున్నకొద్దీ ఆవిడ ముఖంలో రంగులు మారుతున్నాయి. నేను పైకి గాంభీర్యం నటించాను. అతడు చెప్పి చెప్పి చివరకు.

(డౌనీ ఏది? నా గొంతువిని రాకుండా ఇంతసేపు ఉండగలదా? అన్నాడు.

నేను లోపలకు... విన్నా పడుకున్న నా గదిలోకి చూశాను,

"(డౌ..నీ' అన్నాడు నారాయణ రాగయుక్తంగా.

అదెక్కడ పరుగెత్తుకు వస్తుందోనని మేమిద్దరం భయం భయంగా చూశాం.

(డౌనీ రాకపోయేసరికి నేను ధైర్యం తెచ్చుకుని అది మీదేనన్న రుజువు ఏమిటి? అన్నాను.

నా (పశ్న వినగానే మా ఆవిడలో ఉత్సాహం.

అతడు ఇలాంటి (పశ్నను ఊహించినట్లే ఉన్నాడు. వెంటనే జేబులోనుండి కెన్నెల్లో తాను కుక్కపిల్లను కొన్న రసీదు తీసి చూపించాడు. దానిమీద విన్నా గుర్తులు ఉన్నాయి.

ఫోటోలు కూడా ఉన్నాయి. మీరు అనుమానిస్తారనుకుంటే తెచ్చేవాడ్నే" అన్నాడు నారాయణ నిష్ఠూరంగా.

నేనేమీ మాట్లాడకుండా ఆ రశీదుకేసి చూశాను. దాన్ని అతడు పిల్లగా ఉన్నప్పుడు ఏడొందలకు కొన్నాడు.

ఇప్పుడు నేను విన్నా కోసం ఏడొందలు కాదు, యావదాస్తీ పణంగా పెట్టటానికి సిద్ధంగా ఉన్నాను. గొంతు సవరించుకుని మేం దీన్ని చాలా కాలంగా పెంచుతున్నాం. మాకు పిల్లల్లేరు. ఇప్పుడు విన్నాని వదిలి మేం ఉండలేం. మీకు నష్టపరిహారం ఎంత కావాలన్నా ఇస్తాను అన్నాను.

అతడేమీ అనలేదు.

అతని కళ్లల్లో కదలాడిన ఎరుపుజీరలు నేనేం తప్పు మాట్లాడానో నాకు తెలియచెప్పాయి.

ఈ వ్యవహారం ముదిరి పోబోతోందేమోనని పించింది నాకు.

నాకు (డౌనీ కావాలి. నేను నా పిల్లలకు మాట ఇచ్చాను అన్నాడు రోషంగా.

నేను ఆవిడకేసి చూశాను.

ఆమె తలదించుకుని కళ్ళు వాల్చుకుని ఉంది.

తడిసిన ఆ రెప్పల మాటున దాగిన ఆ బాధేమిటో నాకు తెలుసు. అయినా (పశాంతంగా ఉండడానికి (పయత్నం చేస్తూ

"విన్నా" అన్నాను చిన్నగా.

ఆ పాటి స్వరానికే లేచివచ్చింది.

సరాసరి నా ఒళ్లోకి.

మా ఇద్దర్నీ మార్చి మార్చి చూసింది.

ఏమనుకుందో మా ఇద్దరి కాళ్ల మధ్యా కూర్చుంది.

విన్నా వెచ్చటి స్పర్శ మా పాదాలను తాకుతూనే ఉంది.

అటు చూడు అన్నాను నారాయణవైపు చూపుతూ.

విన్నా ఒకసారి చూసి మళ్లా కళ్ళు మూసుకుంది.

(డౌనీ కమాన్ అన్నాడు నారాయణ.

అతనిలోనూ ఆ(తం.. తపన.

అతడు (డౌనిని మాకు వదిలి వెళ్లడు అని తెలిసిపోయింది. తన చితిని తనే స్వయంగా పేర్చుకునే వారిలా నేను.

ఆ చితిని కాల్చే కొరివిలా ఆవిడ.

ర. బాధ వ్యథ భరించలేని స్థితికి చేరాయి.

అతడు త్వరగా వెళ్లిపోతే బాగుండును. తర్వాత బావురుమంటున్న కొంపలో భోరుమని ఏడ్వవచ్చు.

నారాయణ పిలుపుకు విన్నా కదల్లేదు.

అతడు మళ్లీ మళ్లీ పిలిచాడు.

మళ్లా అదే మౌనం విన్నాలో.

మాలో గొప్ప ఉద్వేగం... చైతన్యం చోటు చేసుకుంటున్నాయి. పిచ్చిగా కేకలు వేస్తున్న అతడ్నీ, లెక్కలేనితనంగా పడుకున్న విన్నానీ మేం మార్చి మార్చి చూశాం.

నారాయణలో సహనం నశించింది.

కూర్చున్నవాడల్లా భూమి కంపించే రీతిలో లేచి మా దిక్కు పెద్ద పెద్ద అంగలువేస్తూ వచ్చాడు.

తన పొడవాటి చెయ్యిని చాపి విన్నా మీద వేసి (డౌనీ అన్నాడు లాలనగా.

విన్నా కళ్ళు తెరిచి చూసింది నిరసనగా.

మేం ఉత్కంఠ భరించలేకపోతున్నాం.

నారాయణ రెండు చేతులూ పెట్టి విన్నాని ఎత్తుకునే (పయత్నం చేశాడు.

అప్పుడు చూశాం విన్నిలో కదలిక.

భౌ.. భౌ.. అంది కోపంగా

నారాయణ నిర్ఘాంతపోయాడు.

నిశ్శబ్దం అయిపోయాడు.

నేమా, ఆవిడా ఆ(పతిభులం అయ్యాం.

విన్నా అలా అరుస్తూనే ఉంది. అతడెళ్లిపోయే దాకా.


మేం వారించినా వినలేదు.

నారాయణ తేరుకొని వెళ్లిపోయాక మేం ఒకర్నొకరం చూసుకున్నాం. నారాయణ కారు కదలి వెళ్లిన శబ్దం అయ్యాక విన్నా నుండి భారమైన నిట్టూర్పు వెలువడింది.

దాని భావం ఏమిటో, మాకెప్పుడూ తెలుసు.

ఇద్దరం ఒకేసారి చేతులు చాచాం. విన్నా మా ఇద్దరి చేతుల్లోనూ ఇమిడిపోయింది.

"థాంక్యూ విన్నా" అన్నాను.




## నయమే!

"అదేంటి మోహన్?! మా వాళ్ళ దగ్గర అతి వినయం (పదర్శించాలనా ఏంటి !?
కుర్చీలో నిలకడగా కూర్చోడంలేదు?" అడిగింది (పేయసి రమణి.
"అబ్బే అదేంలేదు. కుర్చీలో నల్లులున్నాయ్ మరి! ఏం చెయ్యమా? జాలిగా అడిగాడు (పియుడు రాజా.

ఆర్.కె విజయవాడ